
**వేంకటేశ్వరస్వామి** పటానికి వేసిన దండ గాలికి ఊగిసలాడుతూంది. వాన ఇప్పుడే వెలిసింది. గాలిచల్లగా ఉన్నది. తాటాకుపాక చూరులో నుంచి నీళ్ళు క్రిందకు జారి చప్పుడుచేస్తున్నాయి. స్తమ్భాన్ని ఆనుకుని వీధిలోకి చూస్తూ నిలుచుని ఉన్నాడు సాధు. నడి వయసులో ఉంటాడు. ముప్ఫయి సంవత్సరాల వయసు ఉంటుంది. కాషాయ వస్త్రాలు, పెరిగిన మీసం, గడ్డమూ చెప్పకుండానే అతను సన్యాసి అని చాటుతున్నాయి. అతని పేరేమిటో ఎవరికీ తెలియదు. అంతా "సాధూ" అని పిలుస్తుంటారు. ఎవరికే అవసరమొచ్చినా ఆదుకుంటాడు; అండ నిలబడతాడు. ప్రతిఫలమపేక్షించడు. అతను దైవ ప్రార్థనకాని, జపము కాని చేస్తూ ఉండగా ఎవరూ చూసినది లేదు. అయినాగాని అతనంటే అందరికీ గౌరవం. అతను భగ



ప్రేమించగలవాళ్ళు ప్రేమించకుండా ఉండలేరు. ఆ ప్రేమ సఫలమైనా, విఫలమే అయినా ప్రేమించకుండా ఉండడం వారికి సాధ్యం కాదు. ప్రతిఫలం కోరినంతకాలమూ ప్రేమకు ఆనందం ప్రసాదించే శక్తి ఉండదేమో? లేకపోతే నిస్సంగులు, నిర్మోహులు, నిష్కామకర్మ పరాయణులు ప్రేమ పారమ్యం చూపడం అసంభవం.

---

వంతుని బిడ్డ అని వారి నమ్మకం.

సాధు నెలకాలం పాకలో నులక మంచంమీద ఆమె కూర్చుని ఉన్నది. మనిషి కొద్దిగా బలహీనంగా కనపడుతూంది. పల్లగా, సన్నగా అందవికారంగా ఉన్నది. ఈ నెలరోజులూ ఆమెకు సాధు చేసిన సేవ అనూహ్యమైనది. వైద్యానికి ధనం లేక, గోడు వినేవారూ, పట్టించుకునేవారూ లేక కొడిగట్టి పోబోతున్న ఆమెను, తన సపర్యలతో, అండతో తిరిగి బ్రతికించాడు సాధు. దాదాపు ఆమె పూర్తిగా కోలుకుంది ఇప్పుడు.

''ఇక వానవెలిసిపోయింది. సెలవు'' అన్నాడు సాధు పొద్దున్న.

అతను వెళతాడంటే ఆమెకు దిగులుగా ఉన్నది. వానవలన ఈ రాత్రివరకు ఎలాగో ఆపగలిగింది. వాన వెలిసింది. అతడు వెళ్ళక మానడు.

''ఈ ఒక్కరోజూ ఉండరాదా, సాధూ?' నిట్టూరుస్తూ అడిగింది.

సాధు జవాబివ్వలేదు.

''ఇంత అవసరమా?'

''. . . . . .''

''ప్రశ్నలకి జవాబివ్వకపోవటం నీకు సరదా అనుకుంటాను''.

''. . . . . . .''

''మాట్లాడు, సాధూ!''

''. . . . . .''

''జీవితమంతా చీకటి ఛాయలు అలుముకుని, నిస్పృహయురాలినైతే, కొడిగట్టిపోతున్న నా జీవన జ్యోతిని తిరిగి వెలిగించటానికి వచ్చావు. ఆజ్యోతి వెలిగింది. ఆ వెలుగు చూడకుండా, నా ఆతిథ్యం స్వీకరించకుండా వెళ్ళిపోతా నంటున్నావు. ఇది న్యాయమేనా?''

ఈసారి సాధు చిరునవ్వుతో జవాబిచ్చాడు.

''నీ ఆతిథ్యం ఆనందించదగినది అనికాదు, తల్లీ. ఏనాడయితే నువ్వు ఇతరులకు ఆతిథ్యమివ్వగల స్థితిని పొందగలిగావో అప్పుడే నా ధర్మం ఇచట పూర్తయింది. ఆర్తులైనవారికి; అవసరమైనవారికి నీ ఆతిథ్యమూ, సహాయమూ అందించు. లోకంలో ఎందరో దుఃఖితులూ, దీనజనులూ ఉన్నారు. వారందరి పిలుపులనూ ఉపేక్షించి నీ ఆతిథ్యంలో చిక్కుకొని పొమ్మంటావా?''

''నిన్ను మాటలతో జయించలేము, సాధూ. శత్రువులనైనా ఒప్పించగల మాట నేర్పు నీది.''

''నే చెప్పేది అంగీకరిస్తే అది నీ మనసులోని మంచితనాన్ని తెలియజేస్తుంది. నా మాటల ప్రతిభ ఏమీలేదు.''

కాసేపు నిశ్శబ్దంగా గడిచిపోయింది. ఎవ్వరూ మాట్లాడలేదు. చివరికి ఆమే నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ అడిగింది.

''నీకు మరి 'నా వారు' అని చెప్పుకోగలవారు ఎవరూలేరా?''

సాధు నవ్వాడు. ఆ నవ్వులోని నిర్మలతకు ఆమె విభ్రాంతురాలయింది. ''మీరంతా నావారు కాదా? నేను నీకు ఏమీ కానా?''

ఆమె తడబడింది. ఈ ప్రశ్న ఆమె ఊహించనిది. లేచి వంచుని, అతని వైపుకి నడుస్తూ అన్నది: ''అంతమాట అనగలనా, సాధూ! నీవు నాకు ఏమీ కానప్పుడు నా జీవితమే నాదికాదు. భగవంతుడు అనేవాడు ఉన్నాడోలేడో తెలియదు. భగవంతునివిగా చెప్పబడే గుణాలు నీలో చాలా ఉన్నాయి!'' ఆమె ఆగింది.

సాధు వెను తిరిగి ఆమెకేసి వింతగా చూశాడు. ఆమె కళ్ళు వింత కాంతితో మెరుస్తున్నాయి. ఆమె నల్లని దేహచ్ఛాయ ఆ సమయంలో వింత గంభీరతను ఆమెకు ఆపాదిస్తుంది.

''నువ్వు నాకు ప్రత్యక్ష భగవానుడివి. నీ పాదాలకి నమస్కరించనీయి, సాధూ.''

ఆమెవంగి అతని పాదాలకు నమస్కరించబోయింది. సాధు ఆమెను నివారించటానికి వేగంగా రెండడుగులు వెనక్కువేసి, ఆమె చేతులు పట్టుకున్నాడు.

''వద్దు, తల్లీ. పాదవందనము స్వీకరించగల అర్హత ఆ సర్వాంతర్యామికే ఉన్నది'' అన్నాడు.

''సాధూ!'' ఆమె పసిపిల్లలా అతని భుజంపై తలవాల్చి కన్నీరు విడిచింది.

''ఛ. తప్పుకదు, తల్లీ! నేను నిమిత్తమాత్రుడిని. నీ జీవితం నీదే. ఇకదాన్ని నువ్వే దిద్దుకోవాలి.'' ఆమె తల నిమురుతూ అన్నాడు.

''నువ్వే నాకు అన్నవు, తండ్రివి, దైవానివి. నీ నిష్క్రమణతో నిరాశ అల్లుకునే నా జీవితాన్ని ఎలా గడపను, సాధూ?''

''ఒక మాసం పూర్వం నేనెవరినో నీకు తెలియదు! ప్రయోజన నిర్దేశితమైన ఈ బంధం ప్రయోజనంతోనే తీరిపోనీ. వ్యక్తికి కావలసింది ఆత్మ విశ్వాసమూ, దృఢసంకల్పమూ ఈ రెండిటి సహాయంతో మానవప్రేమ, మానవసేవ సాధించు, తల్లీ. ఆనాడు తిరిగి వస్తాను.''

''వ్యక్తికీ, వ్యక్తికీ నడుమ ఉండవలసిన నిస్వార్థ అనుబంధాన్ని, ఆత్మీయతను నాకు తెలియజేశావు. అనాథను ఆదరించను అవతరించిన నిన్ను నా ఆతిథ్యంలో ఆగిపొమ్మనటం అజ్ఞానమే''-తల వెనకకు తీసి కన్నీలు తుడుచుకుంటూ అన్నది.

''పోయిరా, సాధూ. జీవితంలో అనాథులనూ, ఆలనుటించేవారినీ చూసినపుడల్లా నా మనోవీధిలో నువ్వే మెదులుతావు.''

''కృతజ్ఞుడిని. సెలవు.'' సాధు రెండు చేతులూ జోడించి అని, వీధిలోకి అడుగు పెట్టాడు.

వర్షానికి దోవ తడిసి, బురదగా ఉన్నది. మెల్లిగా అడుగులో అడుగు వేసుకుంటూ నడుస్తున్నాడు సాధు. ఆమె అనిన మాటలు తలుచుకుంటూ, నడుస్తున్నాడు. చుట్టూ బావురు కప్పల అరుపులు వినబడుతున్నాయి. వర్షం వచ్చి ఉండటంవలన మార్గమంతా నిర్మానుష్యంగా ఉన్నది.

''కొడిగట్టిపోతున్న నా జీవన జ్యోతిని తిరిగి వెలిగించటానికి వచ్చావు'' —ఆమె మాటలే చెవులలో మార్మోగుతూ అతనికి గోపాలాన్ని గుర్తుకు తెచ్చాయి. సాధు నవ్వుకున్నాడు. ''గోపాలం ఒకనాడు ఇలాగే, అచ్చంగా ఆమెలానే అనుకున్నాడు. తన జీవన జ్యోతి ఆరిపోయిందే అని నిరంతరం ఆలపించాడు. కాని, ఏమయిందని?'' బొటనవ్రేలు రాయికి తగిలి నెప్పి పుట్టింది. ఆలోచనలు చెదిరిపోయాయి.

తలెత్తి చూశాడు సాధు. ముందంతా చీకటి. దోవకనపడటంలేదు. మళ్ళీ గోపాలం గుర్తుకు వచ్చాడు.

ఒకనాడు ఇలాగే గోపాలం జీవితాన్ని కూడా చీకటి ఆవరించింది. ఆక్షణాన, ఇక శాశ్వతంగా వెలుతురే లేదనుకున్నాడు. అంత చీకటి. బాధను అనుభవించలేక, భరించలేక వెర్రి కేకలు పెట్టాడు. అరిచి, అరిచి, సొమ్మసిల్లి, మూగవోయిన మనోవీణతో ధ్యేయరహితంగా సంచరించాడు. మరి ఆ గోపాలం ఏమయ్యాడు కడకు?

''బాబూ, సిరిపురంపోయే దారెటండీ?'' ఆగంతుకుని ప్రశ్నతో ఆలోచనలకు అంతరాయం కలిగింది. వర్తమానంలోకి వచ్చి కలయజూశాడుసాధు. తను నాలుగు దోవల కూడలిలో నిలుచుని ఉన్నట్లు గమనించాడు. ఎదురుగుండా, తన జవాబుకోసం నిరీక్షిస్తూ, ప్రశ్నించిన ఆగంతుకుడు నిలుచుని ఉన్నాడు. సిల్కు లాల్చీ, పంచె ధరించిఉన్నాడు. మెడలో బంగారపు గొలుసు, వేళ్ళకు ఉంగరాలు, ధనవంతుడని చాటుతున్నాయి.

''ఇదిగో, ఈ కుడిప్రక్కనున్నదోవనే నేరుగా

(తరువాయి 31వ పేజీలో)

---

**టి. పి. కిషోర్**

# తిరస్కృతి

(31 వ పేజీ తరువాయి)

రెండు మైళ్ళు వెళ్ళితే సిరిపురం వస్తుంది. రాత్రి పూట. పైగా వర్షం వచ్చింది. అందువలన బండికూడ దొరకదు'' అని జవాబిచ్చాడు.

''కారులో బయలు దేరామండి. ఏమయిందో గాని ఫర్లాంగు దూరంలో ఆగిపోయింది. కదలటంలేదు. బాగు చేయిద్దామన్నా, ఇది నల్లేటూరు. ఇక్కడెవరు చేస్తారు?'' చికాకుగా కనుబొమలు చిట్లిస్తూ అన్నాడు ఆగంతుకుడు.

''తెల్లవారుఝామున పెళ్ళి ముహూర్తానికి అందుకోవాలండి. ఏం చేయాలో పాలు పోవటంలేదు. నడిచి వెళదామంటే చీకటి. దోవ తెలియదు. పైగా చిన్నపిల్ల ఉన్నది. దాన్ని ఎత్తుకుని నడవాలంటే కష్టం.''

''ఊహుఁ?'' సాధు తలపంకించాడు. ''మీ రిక్కడే ఉండండి. బండి దొరుకుతుందేమో చూసి వస్తాను.'' సాధు ఊళ్ళోకి వెళ్ళాడు. ఎవ్వరూ బండి కట్టటానికి సిద్ధంగా లేరు. నిరాశుడై తిరిగి వచ్చాడు.

''అయ్యో, పెళ్ళికి వెళ్ళలేనేమో. నేను రాకపోతే వాడు చాలా బాధపడతాడు. ప్రాణానికి ప్రాణంగా పెరిగిన స్నేహితుడు.'' ఆగంతుకుడు విచారించటం ప్రారంభించాడు.

''మీ కభ్యంతరం లేకపోతే, అమ్మాయిని ఎత్తుకుని, దారి నేను చూపుతాను. మీరు, మీ భార్య నడవగలిగితే—'' అని సాధు అన్నాడు.

ఆగంతుకుడు ఈ అయాచిత సహాయానికి ఆశ్చర్యపడ్డాడు. అనుమానం కలిగింది. సాధువు వంక తేరపారి చూశాడు. ఆజాను బాహువు. దృఢమైన శరీరం. లోతైన కనులు తీక్ష్ణంగా ఉన్నాయి. చిరుగడ్డం. మీసాలు. దోవలో ఏదైనా అఘాయిత్యం తలపెడితే? అనుకుని, ''మీకంత శ్రమ యివ్వటం భావ్యంకాదు. వద్దులెండి'' అని పైకి అన్నాడు.

ఆగంతుకుని సంకోచం సాధు గ్రహించాడు.

''అపరిచితుడిని సంశయిస్తున్నట్లున్నారు. నా పేరు సాధు. అవసరమైనవారికి సహాయాన్ని అందివ్వటం నాధర్మం. మానవత మీద నమ్మక ముంచండి. మిమ్మల్ని ముహూర్త సమయానికి ముందే సిరిపురం జేర్చే బాధ్యత నాది. పదండి'' అన్నాడు గంభీరంగా.

ఆ స్వరంలోని నిశ్చలతనూ, నిర్మలత్వాన్నీ విని, అనుమానించినందుకు సిగ్గిల్లాడు ఆగంతుకుడు.

''నాపేరు శేఖర్. మిమ్మల్ని అనుమానించిన మాట నిజమే. క్షమించండి. కృతజ్ఞుడిని. పదండిపోదాం'' అన్నాడు.

పిల్లనెత్తుకుని ముందు సాధు, వెనక శేఖర్, అతని భార్య సిరిపురానికి నడక సాగించారు. ఎవరి ఆలోచనలలో వారు మునిగిపోయారు. నిశ్శబ్దంగా నడుస్తున్నారు. శేఖర్ అంతరాయంతో ఆగిపోయిన ఆలోచనలను తిరిగి కొనసాగించాడు సాధు.

''గోపాలం రాధను ఎంతగా ప్రేమించాడు. పుట్టగానే రాధ ''గోపాలం భార్య'' అన్నారు అంతా. ఆ భావనతోనే గోపాలం పెరిగి పెద్దవాడయ్యాడు. ప్రపంచంలో ''స్త్రీ'' అంటే రాధ తప్ప ఇంకెవరూ కనిపించేవారు కాదు గోపాలం కనులకు.

''ప్రాణానికి మిన్నగా ప్రేమించాడు''—అనే వాక్యానికే అర్థం కలిగించేటట్లు రాధను ఆరాధించాడు గోపాలం. అతని ఆరాధన అద్వితీయం. నేల విడిచి గాలి కూగుతున్న గడ్డిపూవులోనూ, అవిరామంగా మందగమనంతో చలించే మేఘాలలోనూ అతనికి రాధే కనపడేది. రాధ నవ్వితే కోటి పూవులు విరిసినట్లుండేది. రాధ అన్న రెండక్షరాలు వింటేనే చాలు అతని తనువు పులకించిపోయేది.

మేనరికమయినాగాని రాధనువీడూ హక్కుగా భావించలేదు. దైవ మొసగిన దేవత అనుకున్నాడు. జీవితంలో తను ప్రేమించిన వ్యక్తిచేత తిరిగి ప్రేమించబడే అదృష్టం చాలా కొద్దిమందికే ఉంటుంది. ఆ కొద్దిమందిలో తానొకడి ననుకొన్నాడు గోపాలం. రాధ అతనంటే ఎప్పుడూ సుముఖంగానే ఉంటూ ఉండేది. జీవితపు తోటలో రెండు అందమైన పూలమొక్కలై వారు నిలిచారు.

''పెద్దవారయ్యారు. పెళ్ళి చేయాలి మీ ఇద్దరికీ'' అనుకున్నారు గోపాలం అమ్మా, నాన్నా; రాధ నాన్నా, అమ్మా. ఎవరికీ అభ్యంతరం లేనపుడు అవాంతర మేముంటుంది? పెళ్ళి నిశ్చయమయింది. కనిపించని దేవతలు తనపై ఆనందవాహిని కురిపిస్తున్నారు అనుకున్నాడు గోపాలం. మురిసిపోయాడు. ఆ మురుపు తెచ్చిన మైమరుపుతోనే పెళ్ళిపీటంమీద కూర్చున్నాడు. పెళ్ళికూతురిని తీసుకురావలసిన సమయ మాసన్నమయింది. ముహూర్తం సమీపిస్తుందని పురోహితుడు తొందర పడుతున్నాడు. పందిట్లో కంకలం బయలుదేరింది. గోపాలం కనులు తెరిచి చూచాడు. కలకలం కనపడింది. కుడికన్నదిరింది. మంచి శకున మనుకున్నాడు. కాసేపు గడిచిన తరువాత కలకలం సద్దు మణిగింది. ఒకొక్కరే లేచి వెళ్ళిపోవటం ప్రారంభించారు. ''పెళ్ళికూతురు పారిపోయింది. వెళ్ళానండి'' అన్నారు. గోపాలం నమ్మలేదు.

రాధ గదిలోకి పరుగెత్తాడు. మేనమామను చూశాడు. ధర్మపరాయణత్వంతో ఠీవిగా నిలబడే తల ఈనాడు వంగిపోయి ఉంది. ''మామయ్యా, ఏమిటది? నీ కూతురు, నా రాధ ఇలా చేసిందా? ఇది అబద్ధం కాదా?'' ఆవేశంగా అడిగాడు.

మామయ్య మాట్లాడకుండా ఉత్తరం



మధుపాయి
చిత్రం—టి. వి. సత్యనారాయణరావు
(హైదరాబాదు)

అందించాడు.

''బావా,

ఈ సంఘటనకు నువ్వెంత బాధపడుతావో నాకు తెలుసు. నేనంటే నీకు ప్రాణమని తెలుసు. అందుకు కృతజ్ఞురాలిని. అయినాగాని, నేను స్వేచ్ఛా పిపాసిని. నాకు పెళ్ళి అనే పంజరంలో ఇప్పుడప్పుడే చిక్కుకోవటం ఇష్టం లేదు. అందుకనే వెళ్ళిపోతున్నాను. నన్ను నువ్వు క్షమించగలవని తెలుసు.

సెలవు,
నీ రాధ.''

గోపాలం ఆవేశంగా చదివాడు. అర్థం కాలేదు. అలసటించాడు. ఆమె ప్రేమ నటన అనే తలంపే అతను విశ్వసించలేదు. బ్రతుకు బరువయింది.'

''నాన్నా, మంచినీళ్ళు కావాలి.'' సాధు భుజంమీదున్న పిల్ల నిద్రలేచి మారాం చేసింది.

సాధు ఆలోచనలు ఆగిపోయాయి. గోపాలం గురించిన తలపులు తెగిపోయాయి.

''ఇంత అర్ధరాత్రివేళ నీళ్ళు ఎక్కడ దొరుకుతాయి? వెధవ పీడ!'' పిల్లతండ్రి విసుక్కున్నాడు.

తల్లి, చేసేదిలేక మాతృప్రేమతో బాధపడింది.

సాధు గమనించాడు. పిల్ల నామెకిచ్చి, దూరంగా దోవకవతల ఉన్న గుడిసెలవైపు వెళ్ళాడు.

అంతా చీకటి. వరుసన ఇరవై, ఇరవై అయిదు, గుడిసెలు ఉన్నాయి. అందరూ నిద్రపోతున్నట్లున్నారు. నిశ్శబ్దంగా ఉన్నది. ఒక్క గుడిసెలో మాత్రం సూనెదీపం వెలుగుతూంది.

సాధు ఆ గుడిసెలో ప్రవేశించాడు.

బక్కచిక్కి ఎముకలగూడులా ఉన్న ముసలివాడొకడు కుక్కిమంచంమీద లేవలేకుండా పడుకుని ఉన్నాడు. మంచం చుట్టూ ముగ్గురు చిన్నపిల్లలు కూర్చుని ఏడుస్తున్నారు. సాధుకు పరిస్థితి అవగతమయింది. వెంటనే వెళ్ళి అన్ని గుడిసెలలో వారిని నిదుర లేపాడు. తెల్లవారి తాను తిరిగి వస్తాననీ, అంతదాకా ఆ ముసలినీ, పిల్లలనీ

# తిరస్కృతి

జాగర్తగా కనిపెట్టుకుని చూస్తుండమనీ అందరికీ చెప్పి, మంచినీరు తీసుకుని వచ్చి తల్లి కిచ్చాడు. పిల్లదాహం తీరింది. ముప్పురూ మరల నడక సాగించారు. ఈసారి సాధు గోపాలం కథ మళ్ళీ గుర్తుకు తెచ్చుకోవటానికి వీలు లేకుండా, ఖుజంమీద చంటిపిల్ల వనుగుతూనే ఉన్నది.

సిరిపురం వచ్చింది. ముహూర్తానికి ఇంకా రెండు గంటల వ్యవధి ఉండవగా ఇల్లు చేరారు. శేఖర్ సాధును ఎంతగానో పొగిడాడు. పెళ్ళి కొడుకుకు సాధును గురించి గొప్పగా చెప్పాడు.

నిమిషంలో సాధుని గురించిన వార్త పెళ్ళివారందరి అంతా పాకిపోయింది. అంతా చిలువలు పలువలుగా చెప్పుకోవటం ప్రారంభించారు. బలవంతాన సాధువు అపుడేసి ముహూర్తానికి ఉండి ఆశీర్వదించి పొమ్మన్నారు. అంతదాకా విశ్రమించటానికి ముందు గదిలో బస ఏర్పాటు చేశారు. ఒక్కరొక్కరే పెద్ద లంతా వచ్చి చూసి పోతున్నారు. ఈ విధమైన మర్యాదలతో సాధుకు విసుగెత్తిపోయింది. తలుపులు మూసి మంచంమీద గోడ కానుకుని కూర్చున్నాడు. "లోపలికి రావచ్చునా, సాధూ?" బయటినుంచి స్త్రీ కంఠస్వరం వినిపించింది. సాధు ఉలిక్కిపడ్డాడు. గుండె తంత్రులు ఒక్కసారిగా ప్రకంపించాయి. ప్రయత్నంతో సంబాళించుకున్నాడు. అతి నిగ్రహంతో నిశ్చలంగా "రా అమ్మా, సంశయ మెందుకు" అన్నాడు.

ఆమె లోపలికి వచ్చి నిలబడింది. 'అవే చూపులు. ఏమీ మారలేదు' అనుకున్నాడు సాధు.

"కూర్చో, తల్లీ నిలబడినావేం?"

"నన్ను గుర్తించలేదా, సాధూ?"

సాధు జవాబివ్వలేదు. నవ్వాడు.


ఆమె తల వంచుకున్నది.

"గోపాలం కథ వినాలని వచ్చావు కదూ?" చిరునవ్వుతో అడిగాడు.


ఆమె సందేహంగా చూస్తూ విస్మయంతో తల ఊపింది.

సాధు ఒక నిట్టూర్పు విడిచి ప్రారంభించాడు.

"గోపాలం పెళ్ళి ఆగిపోవటం వరకు నీకు తెలుసుకదూ? ఆపైన జరిగినది చెపుతాను, విను. గోపాలానికి, జీవితంలో మొట్టమొదటి సారిగా బాధను, బాధలోని రుచిని, ఆ విధంగా తెలియజేసింది రాధ. గుండె నిల్లును విరిచి వేసే విరహావేదనం నగచి, బద్ధంయిన బతుకు బాటల గతుకులలో పడి ఆక్రోశించాడు. అతని చుట్టూ అంధకారం అలుముకున్నది. ఎదలోపల, ఎదవెలుపల చీకటి నిండిపోయింది.



చక్కగా తయారుచేయబడినది, న్యాయమైన ధర, ట్విన్ టస్కర్ పాప్లిన్ ఎంతో అందంగా కనిపిస్తోంది....చిరకాలం మన్నుతుంది! ఎన్ని ఉతుకులు పడినా వస్త్రంలోని నైపుణ్యమూ, నాజూకుతనమూ తగ్గవు.
ట్విన్ టస్కర్ పాప్లిన్ తెలుపు రకాలలో లభ్యమగుచున్నది.
మధురై మిల్స్ కంపెనీ లిమిటెడ్, మధురై.
నాణ్యతగల నూలుకు ప్రపంచ ప్రసిద్ధి పొందినది.
మేనేజింగ్ ఏజెంట్లు: ఏ. & యఫ్. హార్వే లిమిటెడ్.
హార్వే
ట్విన్ టస్కర్
పాప్లిన్—డ్రిల్—కేంబ్రిక్
మధురకు చేరిన హార్వేన్




చక్కగా తయారుచేయబడినది, న్యాయమైన ధర, ట్విన్ టస్కర్ పాప్లిన్ ఎంతో అందంగా కనిపిస్తోంది.... చిరకాలం మన్నుతుంది! ఎన్ని ఉతుకులు ఉతికినా వస్త్రంలోని నైపుణ్యమూ, నాజూకుతనమూ తగ్గవు.

ట్విన్ టస్కర్ పాప్లిన్ రెండు రకాలలో లభ్యమగుచున్నది.

మధురై మిల్స్ కంపెనీ లిమిటెడ్, మధురై.

నాణ్యతగల నూలుకు ప్రపంచ ప్రసిద్ధి పొందినది.

మేనేజింగ్ ఏజెంట్లు: ఏ. & యఫ్. హార్వే లిమిటెడ్.

హార్వే

ట్విన్ టస్కర్

పాప్లిన్—డ్రిల్—కేంబ్రిక్

మధురకు చేరిన హార్వేస్


# తిరస్కృతి

జాగర్తగా కనిపెట్టుకుని చూస్తుండమని అందరికీ చెప్పి, మంచినీరు తీసుకుని వచ్చి తల్లి కిచ్చాడు. పిల్లదాహం తీరింది. ముగ్గురూ మరం వదక సాగించారు. ఈసారి సాధు గోపాలం కథ మళ్ళీ గుర్తుకు తెచ్చుకోవటానికి వీలు లేకుండా, భుజంమీద చంటిపిల్ల వసుగుతూనే ఉన్నది.

సిరిపురం వచ్చింది. ముహూర్తానికి ఇంకా రెండు గంటల వ్యవధి ఉండగా ఇల్లు చేరారు. కూర్ సాధును ఎంతగానో పొగిడాడు. పెళ్ళి కొడుకుకు సాధును గురించి గొప్పగా చెప్పాడు.

నిమిషంలో సాధుని గురించిన వార్త పెళ్ళివారందరి అంతా పాకిపోయింది. అంతా చిలువలు పలువలుగా చెప్పుకోవటం ప్రారంభించారు. బలవంతాన సాధును ఆపుజేసి ముహూర్తానికి ఉండి ఆశీర్వదించి పొమ్మన్నారు. అంతదాకా విశ్రమించటానికి ముందు గదిలో పక ఏర్పాటు చేశారు. ఒక్కరొక్కరే పెద్ద లంతా వచ్చి చూసి పోతున్నారు. ఈ విధమైన మర్యాదంతో సాధుకు విసుగెత్తిపోయింది. తలుపులు మూసి మంచంమీద గోడ కానుకుని కూర్చున్నాడు. "లోపలికి రావచ్చునా, సాధూ?" బయటినుంచి స్త్రీ కంఠస్వరం వినిపించింది. సాధు ఉలిక్కిపడ్డాడు. గుండె తంత్రులు ఒక్కసారిగా ప్రకంపించాయి. ప్రయత్నంతో సంబాళించుకున్నాడు. అతి నిగ్రహంతో నిశ్చలంగా "రా అమ్మా, సంశయ మెందుకు" అన్నాడు.

ఆమె లోపలికి వచ్చి నిలబడింది. 'అవే చూపులు. ఏమీ మారలేదు' అనుకున్నాడు సాధు.

"కూర్చో, తల్లీ నిలబడినావేం?"

"నన్ను గుర్తించలేదా, సాధూ?"

సాధు జవాబివ్వలేదు. నవ్వాడు.

ఆమె తల వంచుకున్నది.

"గోపాలం కథ వినాలని వచ్చావు కదూ?" చిరునవ్వుతో అడిగాడు.

ఆమె సందేహంగా చూస్తూ విస్మయంతో తల ఊపింది.

సాధు ఒక నిట్టూర్పు విడిచి ప్రారంభించాడు.

"గోపాలం పెళ్ళి ఆగిపోవటం వరకు నీకు తెలుసుకదూ? ఆపైన జరిగినది చెపుతాను, విను. గోపాలానికి, జీవితంలో మొట్టమొదటి సారిగా బాధను, బాధలోని రుచిని, ఆ విధంగా తెలియజేసింది రాధ. గుండె విల్లును విరిచి వేసే విరహావేదనం వగచి, బద్ధంయిన బ్రతుకు బాటల గతుకులలో పడి ఆక్రోశించాడు. అతని చుట్టూ అంధకారం అలుముకున్నది. ఎదలోపల, ఎదవెలుపల చీకటి నిండిపోయింది.

ఆమెకోసం అన్వేషిస్తూ కాలమంతా వెచ్చించి తిరిగాడు. ఆమె కనపడలేదు. గోపాలం పిచ్చివాడయ్యాడు. పిచ్చివాడయిన గోపాలాన్ని ప్రాణపదంగా ప్రేమించే స్నేహితుడొకడున్నాడు. అతను డాక్టరు. పేరు ప్రసాద్. ప్రసాద్ గోపాలాన్ని బాగు చేయటానికి ఎంతగానో ప్రయత్నించాడు. విఫలుడై ఊరుకున్నాడు. కాని గోపాలం ఎటూ పారిపోకుండా జాగ్రత్తగా చూస్తూ వచ్చాడు. ఒకరోజు— గోపాలం ప్రసాద్‌తో ఆసుపత్రిలో మాట్లాడుతుండగా అత్యవసరమైన కేసు ఒకటి వచ్చింది. రోగి ఇరవై అయిదేళ్ళ యువకుడు. కారు ప్రమాదంలో బలమయిన గాయం తలపై తగిలింది. రక్తం చాలా కారిపోయింది. తల్లీ, తండ్రీ, గోడుగోడున ఏడుస్తూ స్పృహలేని కొడుకును ఆసుపత్రికి తీసుకువచ్చారు. ప్రసాద్ వైద్యం ప్రారంభించాడు. దెబ్బ ప్రమాదమైనది కాక పోయినా రక్తం చాలా పోవటంవలన రోగి బాగా బలహీనుడయ్యాడు. రక్తమెక్కిస్తేనే కాని కోలుకోలేదు. అదని వెంటనే జరగాలి. ఆసుపత్రిలో ఆరోగికి కావలసిన రక్తం నిలువలేదు. ఆ గ్రూపుకి చెందిన రక్తం గల మనుషులు ఆరుదు. ప్రసాద్ కేమీ తోచలేదు. తల్లీ, తండ్రీ పెద్దగా శోకాలు ప్రారంభించారు. గోపాలం చూడలేకపోయాడు. ప్రసాద్ దగ్గరికి వెళ్ళి, "నా రక్తం పడుతుందేమో చూడరా" అన్నాడు. "నువ్వా? నువ్వసలే బలహీనంగా ఉన్నావు. వద్దులే!" ప్రసాద్ వారించాడు. గోపాలం ఒప్పుకోలేదు. బలవంతం చేశాడు. ప్రసాద్ గత్యంతరంలేక గోపాలం రక్తం పరీక్ష చేశాడు. అదృష్టవశాత్తూ అది రోగి రక్తం గ్రూపుకి చెందినదే. అయిష్టంగానే రక్తంతీసి రోగికి ఎక్కించాడు. రోగి బ్రతికాడు. అతని తల్లీ, తండ్రీ అంతులేని ఆనందాన్ని అనుభవించారు. గోపాలం కాళ్ళకు మొక్కబోయారు. "ఒక్కడే పిల్లాడు, బాబూ. ముసలితనంలో ఈ పేదోళ్ళకి జీవనాధారం వాడే. దేముడిలా వచ్చి బ్రతికించారు. భగవంతుడు దరిద్రులని కాపాడటానికి మిమ్మల్ని చల్లగా చూస్తాడు" అని దీవించారు. ఆఖరి మాటలు గోపాలం మనసులో నాటుకున్నాయి. అంతరక్తం ఇవ్వటం వలన నీరసంగా, బాధగా ఉన్నాకాని, వారి ఆనందం చూస్తూ ఏదో తెలియని ఆనందం పొందాడు. ఆరోగికేకాదు. గోపాలానికి కూడా ఆ ఘడియ పునర్జన్మ అయింది. జీవితమంటే కడివెడు కన్నీళ్ళు, వేడి నిట్టూర్పులు, విరహవేదనలు, ఆశాభంగాలు మాత్రమే అనుకుంటున్న గోపాలానికి క్రొత్త రంగులు క్రొత్త వెలుగులో కనిపించాయి. ఇన్నాళ్ళుగా తను ఏబాధనయితే అనుభవిస్తున్నాడో అది తనకు తాను సృష్టించుకున్నదేనని తెలుసుకున్నాడు. తను బాధ పడలేదని, బాధ పడటాన్నే ప్రేమించాడని గ్రహించాడు. తను ఆశించిన దానిని పొందలేకపోతే కలిగే బాధ ఎటువంటిదో భగ్న ప్రేమికునికి తెలును. ప్రతి ప్రేమికుడూ తన ప్రేయసిని ప్రాణాధికంగా ప్రేమిస్తాడు. ప్రేయసి లభించినదాని ప్రేమ ఆమెమట్టుకే పరిమితమయి ఉంటుంది. ఆమె కోరికలను తీర్చాలనే భావనా, ప్రయత్నమూ అధికంగా ఉంటాయి. కాని భగ్నప్రేమికుని సంగతి అలాకాదు. ప్రేయసి లభించదు. ఆ ప్రేమ స్వీకారం కాక అలా వృధాగా ఉండిపోతుంది. ప్రయత్నిస్తే అదే ప్రేమను, అంత తీవ్రతతోనూ మానవాళిపైకి మరలించగలడు. ఫలం లభించని అతని ప్రేమ నిరర్థకమయి ఉండేకంటే నిస్వార్థమై మానవాళిని ప్రేమించటానికి తోడ్పడగలదు. ఇదే గోపాలానికి కనిపించిన కొత్త వెలుగు. మనం ఆశించిన దానిని పొందినప్పుడు కలిగే ఆనందంకన్నా ఇతరులకు అవసరమైనదానిని సమకూర్చ గలిగితే పొందే తృప్తి, ఆనందము ఎంతో ఎక్కువ. ఈ సత్యాన్ని ఆ సంఘటన ద్వారా గ్రహించాడు గోపాలం. రాధకొరకే పరిమితమై ఉన్న తన ప్రేమను మానవాళిపైకి మరల్చాడు. ఆనాటి నుంచి విశ్వప్రేమతో మానవసేవ కోసం నడుం కట్టాడు. ఇదీ కథ."

సాధు ముగించి ఆమెవంక చూశాడు.

ఆమె కాసేపు మౌనంగా నిలుచుంది.

ఎగతాళిగా నవ్వుతూ "మరి నువ్వు సన్యసించి నట్లున్నావు. ఈ బంటాటనంతా ఎందుకు,సాధూ, ముక్కు మూసుకుని తపస్సు చేసుకోక?" అని అడిగింది.

"నాకోసం, నా శాంతికోసం నేను సన్యసించలేదు, తల్లీ. లోకంకోసం నా స్వార్థాన్ని, నా సుఖాన్ని, 'నేను' 'నాది' అనే భావాన్ని సన్యసించాను. "సంసారంలో నిలువలేక, శాంతి కోసం సన్యసించేవానికి, స్వార్థపరుడైన సంసారికి భేదంలేదు. ఇరువురూ వేరువేరు రూపాలలో వారిసుఖం వారు చూసుకుంటున్నారు."

"మాటలు నేర్చావు, సాధూ. చాలా గొప్ప వాడివయ్యావు" అని ఒక క్షణం ఆగి, "ఈ పాపిష్టి నీకెప్పుడూ గుర్తుకు రాలేదా, సాధూ? మరిచిపోయావా?" అని అడుగుతుంటే ఆమె స్వరం రుద్ధమయింది.

"నిన్ను మరిచిపోవటమా! ఈనాటి నా ఈ జ్ఞానోదయానికి మూలకారణమైన నిన్ను ఎలా మరువగలను?"

"నన్ను క్షమించు, గోపాలం" అంటూ ఆమె అతని పాదాలపై తలవాల్చింది ఒక్క ఉదుటున.


"తప్పు, రాధా! రోదిస్తున్నావా? విశ్వప్రేమికుడిని కాగల ప్రేమ నాలో ఉద్భవింపజేసిన నీ వ్యక్తిత్వానికి, స్త్రీత్వానికి గర్వపడు, రాధా. రోదన ఎందుకు?"

"పొన్నమా, బావా?" రాధ దీనంగా అడిగింది.

"పిచ్చితల్లీ! ఇప్పుడా పరిహాసం! నిజం చెపుతున్నాను. ఆనాడు నువ్వు నన్ను తిరస్కరించి ఉండకపోతే నా ప్రేమ నీతో ఆగిపోయేది. నీ తిరస్కృతితో లోకానికి ఒక విశ్వ ప్రేమికుని అందించావు. నీ బ్రతుకు ధన్యం. సంతోషించు, రాధా!" ఆమెను లేవనెత్తాడు.

"బావా, నన్ను క్షమించి నీదానిగా చేసుకోవా?" పసిపిల్లలాగా అడిగింది.

"రాధా, నన్ను ప్రలోభ పెడదామని చూస్తున్నావా? నువ్వప్పటికీ, యిప్పటికీ, ఎప్పటికీ నాదానివే. విశ్వ ప్రేమకు నాలాగా కాషాయ వస్త్రాలతో పనిలేదు. గడ్డం, మీసం పెంచుకోనక్కరలేదు. బాహ్యరూపం ఎలా వున్నా గానీ భగ్న ప్రేమికులంతా, ఏ వేషం ధరించినా, ఎక్కడ ఉన్నా, దీనజనోద్ధరణ, లోక కల్యాణం, మానవసేవ, ఈ మూడూ తమ హృదయంలోనూ దృక్పథంలోనూ ఉండి అందుకు తోడ్పడాలనేది నా విశ్వాసం, ఆశయం. ఈనాడది నమ్మ చేయటానికి ప్రయత్నించకు. నా విశ్వప్రేమకు నాంది గీతానికి నువ్వు ఎల్లప్పుడూ నా హృదయ మందిరంలో నిలిచి ఉంటావు. బాహ్య బంధాల కోసం పరితపించకు, రాధా. నన్ను మన్నించు" అన్నాడు సాధు ఆమె తల నిమురుతూ.



వీణాపాణి

చిత్రం—రేగళ్ళ చంద్రశేఖర్ (మంథని)

"ముహూర్తం సమీపించింది. రండి" అని పిలవటానికి మనుషులు రావటంతో ఇరువురూ విడిపోయి పందిరిలోకి వెళ్ళారు. వధూవరుల నాశీర్వదించి సాధూ గుడిసెలలోని ముసలివాని కోసం బయలుదేరాడు. రాధ వీధి కొనవరకూ సాధును అనుసరించింది. "పోయిరా, సాధూ. ఏదో ఒక నాటికి ఈ దేశంలోని భగ్న ప్రేమికులంతా కన్ను తెరిచి నిన్ను అనుసరించే రోజు వస్తుంది. నీ శ్రమ వృధా కాదు" అన్నది సెలవు తీసుకుని నమస్కరిస్తూ.

తూర్పు దిక్కున ప్రాతఃకాలపు ఉదయభానుని తొలికిరణాలు లోకాన్ని మేల్కొలుపుతున్నాయి.

ఒకనాటి గోపాలం అయిన ఈనాటి సాధు చిరునవ్వునవ్వి, విశ్వప్రేమతో లోక కల్యాణార్థం ఆ ఉషస్సులో పయనించాడు. ★